కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిని చేయాలి

బీఆర్ఎస్‌లో చేరిన యువకులతో చల్మెడ లక్ష్మీనర్సింహారావు

- బీఆర్ఎస్ వేములవాడ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహారావు
- బీఆర్ఎస్‌లో పలువురి చేరిక

వేములవాడ, అక్టోబర్ 8 : కేసీఆర్‌ను మూడోసారి ముఖ్య మంత్రిగా చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని, తెలంగాణ రాష్ట్రాన్ని కంటికి రెప్పలా కాపాడుతున్న సీఎం కేసీఆర్‌ను మరో సారి గెలిపిస్తే రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని బీఆ ర్ఎస్ వేములవాడ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహారావు పేర్కొ న్నారు. ఆదివారం వేములవాడ పట్టణంలోని బాల్‌నగర్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేసి 15వ వార్డు సంతోష్‌నగర్‌లో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు పుల్కం రాజు ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. నాంపెల్లికి చెందిన వడ్డెర, ఎస్సీ, గౌడ సంఘం, రుద్రవరంనకు చెందిన యాదవ సంఘం నాయకులు100 మంది బీఆర్ఎస్‌లో చేరగా కండువాలు కప్పి అహ్వానించారు. ఈ సందర్భంగా చల్మెడ లక్ష్మీనర్సింహారావు మాట్లాడుతూ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృ ద్ధిని చూసి పలువురు పార్టీలో చేరుతున్నారన్నారు. యువతకు ఉపాధి కల్పిస్తామని, బీడీ కార్మికుల సమస్యలను పరిష్కరిస్తా నని, ఇళ్లపట్టాలు రాని వారికి పట్టాలను అందజేస్తామన్నారు. కారుగుర్తుకు ఓటు వేసి సీఎం కేసీఆర్, తనను భారీ మోజా ర్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

కులసంఘాల బలోపేతానికి కృషి

కుల సంఘాల బలోపేతానికి కృషి చేస్తానని బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహారావు అన్నారు. ఆదివారం వేములవాడ పట్టణంలోని మహాలింగే శ్వర గార్డెన్‌లో జరిగిన ఆరె కులస్తుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మూడోసారి ముఖ్యమంత్రిగా కేసీఆర్‌ను, వేములవాడలో తనను భారీ మెజార్టీతో గెలిపిం చాలని కోరారు. ఆరెకులస్తుల సంక్షేమానికి అన్ని రకాలుగా అండగా ఉంటానని, వేములవాడలో 20 గుంటల స్థలం, శివాజీ విగ్రహం ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఆరె కులస్తులు ఐక్యంగా ఉండి, కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఆయా కార్యక్రమాల్లో ఆరె సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు సిలువేరి మల్లేశం, జిల్లా కార్యదర్శి సూరె దేవ రాజు, గౌరవాధ్యక్షుడు కాతుబండ నర్సింహారావు, హింగె శ్రీని వాస్, ఆరెపల్లి సర్పంచ్ ఇటిక్యాల నవీన, ఎన్గల్ సర్పంచ్ లింగంపల్లి సత్తయ్య, వేములవాడ పట్టణాధ్యక్షుడు కోలె అంజి కుమార్, ఐలయ్య, సత్తయ్య, వేములవాడ రూరల్ ఎంపీపీ బండ మల్లేశం, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఊరడి ప్రవీణ్, కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, మారం కుమార్, సిరిగిరి చందు, జోగిని శంకర్, సెస్ మాజీ డైరెక్టర్ రామతీర్థపు రాజు, ఉపస ర్పంచ్ శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ అలువాల పరశురామలు, తాడెం శ్రీనివాస్, నాయకులు గజానందరావు, గూడూరి మధు, గోపు బాలరాజు, ముద్రకోల వెంకన్న, రాజేశంగౌడ్, జడల చిన్న శ్రీనివాస్, గోపు బాలరాజు, ఎండ్రాల అశోక్, హింగె కుమార్, ఇటిక్యాల రాజు, దేవరాజు, దేవయ్య, రాజు, సత్తయ్య, ప్రసాద్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి మిత్రుల చేయూత

ఎఫ్‌డీ బాండ్‌ను అందిస్తున్న మిత్రులు

గంభీరావుపేట, అక్టోబర్ 8: మండల కేంద్రంలోని మిట్ట పల్లి చందు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబానికి ఆదివారం పదో తరగతి 2005-06 పూర్వ విద్యార్థులు ఆర్థిక సాయం అందించి అండగా నిలిచారు. తమతో కలిసి చదువుకున్న తోటి మిత్రుడు చందు అకాల మరణం చెందడంతో వారి కూతురు శ్రీనిధి పేరు మీద రూ.40 వేలు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి బాండ్‌పేపర్ అందించారు.

అనారోగ్యంతో గాయని ప్రమోద మృతి

వేములవాడ టౌన్, అక్టోబర్ 8: వేములవాడ పట్టణంలో నృత్యకళానికేతన్ సంస్థలో 20 ఏండ్లుగా సభ్యురాలుగా ఉండి ఎన్నో సంగీత,భక్తి గీతాలు ఆలపించిన గాయని దీవన్నగారి ప్రమోద ఆదివారం అనారోగ్యంతో మృతిచెందారు. నృత్య కళానికేతన్ అధ్యక్షుడు ఎల్ల పోశెట్టి ఆధ్వర్యంలో సభ్యులు నివాళులర్పించారు. నృత్యకళానికేతన్ మాజీ అధ్యక్షుడు, సిరి సిల్ల పట్టణానికి చెందిన కవి ఎర్రోజు నరసింహాచారి, నృత్య కళానికేతన్ కోశాధికారి, బోయినపల్లికి చెందిన కవి, రచయిత, గాయకుడు నమిలకొండ జగన్నాథవరావు సైతం ఆదివారం మృతి చెందారని ఎల్ల పోశెట్టి పేర్కొన్నారు. ముగ్గురు కళాకా రులు ఒకే రోజు మృతిచెందడం కళాసంస్థలకు తీరని లోట న్నారు. ఇక్కడ బొడ్డు రాములు, సావనపెల్లి శ్రీనివాస్, వారాల దేవయ్య, నాదమునుల రామారావు, మానువాడ లక్ష్మీనారాయణ, వెంపటి సంతోష్‌కుమార్, మ్యాకల కొము రయ్య, చంద్రగిరి శరత్, నమిలకొండ జయంత్, మధు శ్రీని వాస్ శాస్త్రి, వాసు, వేణు ఉన్నారు.

ఇందిరానగర్ సర్పంచ్‌కు పితృవియోగం

సిరిసిల్ల రూరల్, అక్టోబర్ 8: తంగళ్లపల్లి మండలం ఇంది రానగర్ సర్పంచ్ పిట్ల నాగరాజు తండ్రి పిట్ల నర్సయ్య శని వారం రాత్రి మృతి చెందగా, ఆదివారం అంత్యక్రియలు నిర్వ హించారు. తంగళ్లపల్లి ఎంపీపీ పడిగెల రాజు, ఏఎంసీ చైర్ పర్సన్ పూసపల్లి సరస్వతి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గజ భీంకార్ రాజన్న, ప్యాక్స్ చైర్మన్ కొడూరి భాస్కర్‌గౌడ్ నర్సయ్య మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ఇక్కడ సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు మాట్ల మధు, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు చెన్న మనేని వెంకట్రావు, మాజీ జడ్పీటీసీ కోడి అంతయ్య, ఎంపీ టీసీ గుగ్గిల్ల లావణ్య, ఆంజనేయులు, ప్యాక్స్ మాజీ చైర్మన్ పబ్బతి విజయేందర్‌రెడ్డి, కస్తూరి తిరుపతిరెడ్డి, ఏఎంసీ డైరె క్టర్ శ్యాగ దేవేందర్, ఎల్లం యాదవ్, తోట శంకర్ ఉన్నారు.

ఏఎంసీ దంపతులకు ఆత్మీయ సన్మానం

ఏఎంసీ చైర్‌పర్సన్ పూసపల్లి సరస్వతి-రామచంద్రంను సన్మానిస్తున్న మాజీ చైర్మన్ సింగిరెడ్డి రవీందర్‌రెడ్డి-సుగుణ

సిరిసిల్ల రూరల్, అక్టోబర్ 8: సిరిసిల్ల ఏఎంసీ చైర్‌పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించిన పూసపల్లి సరస్వతి దంపతులు ఆది వారం తంగళ్లపల్లి మండలం అంకిరెడ్డిపల్లెలోని మాజీ ఏఎంసీ మాజీ చైర్మన్ సింగిరెడ్డి రవీందర్‌రెడ్డిని ఆదివారం ఆయన నివాసానికి వెళ్లి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సంద ర్భంగా చైర్ పర్సన్ పూసపల్లి సరస్వతి-రామచంద్రం దంప తులను మాజీ చైర్మన్ రవీందర్‌రెడ్డి-సుగుణ దంపతులు శాలు వాతో సన్మానించి, అభినందనలు తెలిపారు. రైతులకు మెరు గైన సేవలందించాలని కోరారు. ఈ సందర్భంగా రవీందర్‌రెడ్డి దంపతులకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రెస్‌క్లబ్ ప్రారంభం

ముస్తాబాద్, అక్టోబర్ 8: మండల కేంద్రంలో ప్రెస్‌క్లబ్(143)ను రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపా ధ్యక్షుడు వినోద్‌కుమార్, జడ్పీ వైస్ పర్సన్ న్యాల కొండ అరుణ, టీపీటీడీసీ చైర్మన్ గూడురి ప్రవీణ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రెస్‌క్లబ్ అధ్య క్షుడు చుంచు బాబును సన్మానించారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య , టీఎస్‌పీఎస్సీ మాజీ డైరెక్టర్ ఎర్రవెల్లి చంద్రశేఖర్‌రావు, ఎంపీపీ జనగామ శరత్‌రావు, జడ్పీటీసీ గుండం నర్సయ్య , రైతు బంధు సమితి మండల కన్వీనర్ కల్వ కుంట్ల గోపాల్‌రావు, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, పోత్గల్ ప్యాక్స్ చైర్మన్ తన్నీరు బాపు రావు, సర్పంచ్ సుమతి, మాజీ జడ్పీటీసీ యాద గిరి గౌడ్, సిరిసిల్ల ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు ఆకుల జయంత్‌కుమార్, కార్యదర్శి ప్రవీణ్‌కుమార్, సభ్యులు పాల్గొన్నారు

షుగర్ వ్యాధి నిర్ధారణ పరీక్షలు

ఎల్లారెడ్డిపేట, అక్టోబర్ 8: తిమ్మాపూర్‌లో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో 150 మందికి బీపీ, షుగర్ వ్యాధి నిర్ధారణ పరీక్షలు ఆదివారం నిర్వ హించారు. ఇక్కడ క్లబ్ అధ్యక్షుడు పయ్యావుల రామచంద్రం, కార్యదర్శి నాయిని భాస్కర్‌రెడ్డి, సర్పంచ్ పడిగెల రవీందర్, ఎంపీటీసీ వరద బాబు, క్లబ్ సభ్యులు రావుల మల్లారెడ్డి, దేవయ్య, శేఖర్, ఉపేందర్, రమేశ్ తదితరులు ఉన్నారు.

ఆత్మగౌరవ సభకు తరలిన ముదిరాజ్‌లు

రుద్రంగి, అక్టోబర్ 8: హైదరాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన ముదిరాజ్‌ల ఆత్మగౌరవ సభకు మండలం నుంచి ముదిరాజ్ సంఘం సభ్యులు ఆదివారం తరలివెళ్లారు. రాజ్యాధికా రమే లక్ష్యంగా ముదిరాజ్ ఆత్మగౌరవ సభ నిర్వ హిస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

చందుర్తి నుంచి..

చందుర్తి, అక్టోబర్8:ముదిరాజ్ ఐక్యవేదిక ఆధ్వర్యంలో పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహిస్తున్న ముదిరాజుల ఆత్మగౌరవ సభకు మండలంలోని ముదిరాజ్ సంఘ నాయకులు తరలివెళ్లారు. ఇక్కడ మండలాధ్యక్షుడు తుపాకుల రవి, తిమ్మా పూర్ ఆధ్యక్షుడు పిట్టల అజయ్, భూమేశ్, రాజయ్య, తిరుపతి, రమేశ్, దేవయ్య, గణేశ్, నర్సయ్య, నరేశ్, చంద్రయ్య ఉన్నారు.

రాజన్న ఆలయ వెబ్‌సైట్ ప్రారంభం

వేములవాడ టౌన్, అక్టోబర్ 8: భక్తుల సౌకర్యార్థం వేము లవాడ శ్రీపార్వతీ రాజరాజేశ్వరస్వామి వెబ్‌సైట్‌ను ఆదివారం రాజన్న ఆలయ ఈవో కృష్ణప్రసాద్ ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఈవో మాట్లాడుతూ రాజన్న భక్తులకోసం అన్ని రకాల ఆర్జితసేవల సదుపాయాన్ని ఈ వెబ్‌సైట్‌లో పొందుపరిచామని చెప్పారు. భక్తులు ఎక్కడినుంచైనా vemulawa datemple. telangana. gov.in అనే వెబ్‌సైట్‌లో ఆర్జితసేవలను బుక్ చేసుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ఏఈవో సంకేపల్లి హరికిషన్, జయకుమారి, పర్యవేక్షకులు నాగుల మహేశ్, సీనియర్ అసిస్టెంట్ వంశీమోహన్ ఉన్నారు.

ఆలయ వెబ్‌సైట్‌ను ప్రారంభిస్తున్న రాజన్న ఆలయ ఈవో

రాజన్న ఆలయంలో ఇద్దరు ఉద్యోగులకు ప్రమోషన్

ఉద్యోగికి ఉత్తర్వులను అందజేస్తున్న ఆలయ ఈవో

వేములవాడ టౌన్, అక్టోబర్ 8: రాజన్న ఆలయంలో జూనియర్ అసి స్టెంట్ గా విధులు నిర్వర్తిస్తున్న చెక్కిళ్ల అశోక్, పురాణం వంశీకి సీనియర్ అసిస్టెం ట్స్‌గా ప్రమోషన్ కల్పిస్తూ ఈవో కృష్ణప్ర సాద్ ఆదివారం ఆలయ కార్యాలయంలో ఉత్తర్వులను అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ఏఈవోలు సంకేపల్లి హరికిషన్, జయకుమారి, పర్యవేక్షకులు తిరుపతి రావు, అల్లి శంకర్, గోలి శ్రీనివాస్, సిరిగిరి శ్రీరాములు, అరుణ్, రాజశేఖర్, నాగుల మహేశ్, ఆలయ ఎలక్ట్రికల్ ఏఈ ద్వారక శేఖర్, సీనియర్, జూనియర్ అసిస్టెంట్స్ తదితరులు ఉన్నారు.

పంచముఖ హనుమాన్ దేవాలయ అభివృద్ధి కమిటీ

నూతనంగా ఎన్నికైన పంచముఖ హనుమాన్ దేవాలయ కమిటీ సభ్యులు

వేములవాడ టౌన్, అక్టోబర్ 8: వేములవాడ పట్టణం గాంధీనగర్ లోని అంజనీయాత్ వెల్ఫేర్ అసో సియేషన్ ద్వారా పంచముఖ హను మాన్ దేవాలయం అభివృద్ధి కమిటీ ఎన్నిక ఆదివారం జరిగింది. గౌరవాధ్యక్షుడిగా వంగల శ్రీనివాస్ అధ్యక్షుడిగా జంగిటి సంజీవ్, ఉపా ధ్యక్షుడిగా మ్యాన సంతోష్, కోశాధి కారిగా వొన్నారము శేఖర్, ఉపకో శాధికారిగా భూపతి బాలకృష్ణ, కార్యదర్శిగా ఒటారికారి భూమేశ్, ఉపకార్యదర్శిగా యెల్ల రాజేశ్, ప్రచార కార్యదర్శిగా గాజర్ల రవి, ముఖ్య సలహాదారులుగా ఒడ్యాల ప్రకాశ్, బుట్టం దేవరాజు, తీగల మల్లికార్జున్, మ్యాన శ్రీని వాస్, కార్యవర్గసభ్యులుగా గణేశ్, మధు, రాజు, సతీశ్‌రెడ్డి, మహేశ్, సురేశ్, నరేశ్, మోహన్, సంతోష్, శ్రీనివాసరావు, రమ ణారావు, రామకృష్ణ, శేఖర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కమిటీ 2 సంవత్స రాలు కొనసాగుతుందని అధ్యక్షుడు తెలి పారు. ఈ సందర్భంగా నూతన కమిటీని సభ్యులు శాలువాలు, పూలమాలతో సత్కరించారు.